బుధవారం 29-5-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 349, పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD



మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com


## కరోనాతో మానవాళికి మరో ముప్పు..?

- అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి
- బ్రిటన్ ప్రభుత్వ మాజీ ప్రధాన సలహాదారు సంచలన వ్యాఖ్యలు



ముందడుగు జాతీయం:

కరోనా మహమ్మారితో మరోసారి మానవాళికి ముప్పు తప్పేలా లేదని తెలుస్తోంది. ఇప్పటికి వైరస్ ప్రపంచాన్ని వణికిస్తూనే ఉన్నది. కొత్త కొత్త రూపాలను మార్చుకుంటూ పంజా విసురుతున్నది. మొన్నటి వరకు శాంతించిన వైరస్ మళ్లీ జడలువిప్పుతున్నది. ఇటీవల సింగపూర్ సహా పలు దేశాల్లో కేసులు పెరగడం సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ క్రమంలోనే బ్రిటన్ ప్రభుత్వ మాజీ ప్రధాన సలహాదారు సర్ పాట్రిక్ వాలెన్స్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కరోనా తరహా మరో సంక్షోభాన్ని మానవాళి ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. కరోనావైరస్ మహమ్మారి భయంకరమైన అనుభవాల నుంచి ప్రపంచం బయటపడిందని.. అదే తరహా సంక్షోభం ఎదుర్కోవడం 'ఖచ్చితంగా అనివార్యం' అన్నారు. ఈ దిశలో అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన ప్రపంచదేశాలకు పిలుపునిచ్చారు. సంక్షోభం ఎదురైన సమయంలో తక్షణమే స్పందించేందుకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సూచించారు. అవసరమైన స్థాయిలో వైద్య పరీక్షల నిర్వహణ సామర్థ్యం, టీకాలు, చికిత్సలు అన్ని అందుబాటులో ఉంచుకోవాలని.. దాంతో లాక్‌డౌన్, సోషల్ డిస్టెన్స్ తదితర వంటి కఠిన చర్యలు అవసరం ఉండబోదన్నారు.

మిగతా 2లో




### దెబ్బతిన్న కిడ్నీకి బదులు మంచి కిడ్నీ తొలగించారు

వివరాలు 2లో



### ఇష్టంగా తిన్న బిర్యానీ మహిళ ప్రాణం తీసింది

వివరాలు 3లో



### టాటూలతో క్యాన్సర్ ప్రమాదం..?

వివరాలు 4లో

## ఈ నెల 30 నుంచి ధ్యానం చేయనున్న మోడీ

### కన్యాకుమారి స్వామి వివేకానంద ధ్యానం నిలయం

ముందడుగు ఢిల్లీ:

లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగిసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 30న కన్యాకుమారిలో పర్యటించనున్నారు. స్వామి వివేకానంద స్మారకార్థం నిర్మించిన రాక్ మెమోరియల్ వద్ద ధ్యానం చేయనున్నారు. గతంలో స్వామి వివేకానంద ధ్యానం చేసిన ప్రాంతంలోనే ప్రధాని మోదీ కూడా ధ్యానం చేయనున్నారు.

మిగతా 2లో



## సుప్రీం కోర్టు భవనాన్ని కూల్చొద్దు

- వేరే చోట కొత్త భవనాన్ని నిర్మించాలి
- సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు

ముందడుగు ఢిల్లీ:

భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు భవనాన్ని కూల్చవద్దని కేంద్ర ప్రభుత్వంతోపాటు కోర్టు రిజిస్ట్రీకి ఆదేశాలివ్వాలని కోరుతూ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. భారీ కట్టడాన్ని కూల్చివేసే బదులు వేరే చోట కొత్త భవనాన్ని నిర్మించాలని పిటిషనర్ అందులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న

మిగతా 2లో



## ఫోన్ ట్యాపింగ్ కేసులో తిరుపతన్న కీలకం

వివరాలు 2లో

## హేమను అరెస్ట్ చేయడానికి వీల్లేదు..?

- కేవలం విచారించి వదిలేయండి
- బడా రాజకీయ నేత ప్రయత్నిస్తున్నట్లు సమాచారం

వివరాలు 2లో

ముందడుగు
బుధవారం,
29-5-2024,
హైదరాబాద్

# కరోనాతో మానవాళికి మరో ముప్పు..?


మొదటిపేజీ తరువాయి

2021లో తాను చేసిన సూచలన్నీ 2023 నాటికి అనేక దేశాలు మరచిపోయాయన్నారు. ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. సైనిక అవసరాల విషయంలో ఎలా అప్రమత్తమై ఉంటామో.. సంక్షోభం కట్టడి చర్యలకు సైతం అంతే ప్రాధాన్యం ఇవ్వాల్సిందేనన్నారు. యుద్ధంతో నిమిత్తం లేకుండా ఆర్మీ అవసరాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లుగానే సంక్షోభ నివారణ వ్యవస్థలపై దృష్టి పెట్టాలని సూచించారు. సంక్షోభ సమయంలో వివిధ దేశాలు కలిసికట్టు చర్యలు తీసుకునేలా ఒప్పందం కుదుర్చుకునేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ చొరవ తీసుకోవాలని పాట్రిక్ వాలెన్స్ పిలుపునిచ్చారు.

# ఈ నెల 30 నుంచి ధ్యానం చేయనున్న మోడీ

మొదటిపేజీ తరువాయి

30వ తేదీ నుంచి జూన్ ఒకటిన సాయంత్రం వరకు ఆయన ధ్యాన్య మండపంలో ధ్యానం చేస్తారని బీజేపీ వర్గాలు తెలిపాయి.



2019 ఎన్నికల తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ కేదార్‌నాథ్ గుహలో ధ్యాన్యం చేసిన విషయం తెలిసిందే. కన్యాకుమారిని తన ఆధ్యాత్మిక విహారానికి వేదికగా ఎంచుకున్న ప్రధాని మోడీ నిర్ణయం దేశంపై వివేకానందుడి దార్శనికతను సాకారం చేయడంలో ఆయనకున్న నిబద్ధతను తెలియజేస్తుందని ఆ పార్టీ నేతలు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. పార్లమెంట్ ఎన్నికల తుది దశ పోలింగ్ జూన్ ఒకటి జరుగనున్నది. ఎన్నికలకు రెండురోజుల ముందు ప్రచారం ముగియనున్నది. ఇప్పటికే ఆరు దశల పోలింగ్ పూర్తయ్యింది. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి.

# సుప్రీం కోర్టు భవనాన్ని కూల్చోద్దు

మొదటిపేజీ తరువాయి

భవనాన్ని ఇతర అవసరాలకు వాడుకోవచ్చని అభిప్రాయపడ్డారు. ''స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో నిర్మించిన ముఖ్యమైన కట్టడాల్లో సుప్రీం కోర్టు ఒకటి. దీన్ని కూల్చివేస్తే చరిత్రలో ఒక భాగాన్ని నాశనం చేసినట్లే అవుతుంది. ప్రస్తుతం అద్దె ప్రాతిపదికన ప్రైవేటు ప్రాంతాల్లో కొనసాగుతోన్న అనేక కోర్టులు, ట్రైబ్యునళ్లు, ప్రభుత్వ కార్యాలయాలకు ఇక్కడ వసతి కల్పించవచ్చు' అని పిటిషనర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు కొత్త భవనానికి సంబంధించిన నమూనాను కూడా కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు విడుదల చేయలేదని, ప్రజలతో పాటు బార్ అసోసియేషన్‌లతోనూ దీనిపై చర్చించలేదన్నారు.



ప్రస్తుతం 17 కోర్టు రూమ్‌లు, రెండు రిజిస్ట్రీ రూమ్‌లు ఉన్నాయి. ఈ మొత్తం భవనాన్ని కూల్చివేసి రూ.800 కోట్లతో కొత్త భవనం నిర్మించాలని యోచిస్తున్నారు. ఇందులో 27 కోర్టు రూమ్‌లు, నాలుగు రిజిస్ట్రీ రూమ్‌లు నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు వేసింది. సుప్రీం కోర్టులో కేసుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నందున పదేళ్ల తర్వాత ఇవి కూడా సరిపోవు'' అని కేకే రమేష్ అనే వ్యక్తి తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో తిరుపతన్న కీలకం

- కాంగ్రెస్, బిజెపి పార్టీలకు డబ్బు చేరకుండా ఆపాం
- POL-2023 పేరుతో ప్రత్యేక ఎన్నికల వాట్సప్ గ్రూప్
- ఉపఎన్నికలతో పాటు, అసెంబ్లీ ఎన్నికల్లో కీలకం

ముందడుగు క్రైం:

తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో అదనపు ఎస్పీ తిరుపతన్న కీలకంగా వ్యవహరించారు. ఎస్ఐబీ ఐజీ ప్రభాకర్‌రావు, అదనపు ఎస్పీ భుజంగరావు ఆదేశాలతోనే తాను దాడులకు పాల్పడినట్లు పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో తిరుపతన్న పేర్కొన్నట్లు సమాచారం. తాజాగా ఆయన చెప్పిన వివరాలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. తెలంగాణలో జరిగిన మూడు ఉపఎన్నికలతో పాటు, అసెంబ్లీ ఎన్నికల్లోనూ తిరుపతన్న బృందం కీలకంగా పనిచేసింది.

''భారాస పార్టీ ప్రత్యర్థుల డబ్బులు ఎక్కడ రవాణా అవుతుంటే అక్కడికి వెల్లి పట్టుకున్నాం. కాంగ్రెస్, భాజపా పార్టీలకు డబ్బు చేరకుండా అడ్డుకట్ట వేశాం. దీని కోసం ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు, సిబ్బందితో ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసుకున్నాం. POL2023 పేరుతో ప్రత్యేక ఎన్నికల వాట్సప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసుకున్నాం. ప్రణీత్ కుమార్ ఇచ్చిన సమాచారంతోనే 15 ఆపరేషన్లు, మెరుపు దాడులు చేసి



కాంగ్రెస్, భాజపా సానుభూతిపరుల డబ్బులను సీజ్ చేశాం.

ప్రస్తుత మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి మిత్రుడు గాలి అనిల్ కుమార్‌లకు చెందిన డబ్బులను స్వాధీనం చేసుకున్నాం. రాఘవ ఇన్‌ఫ్రా సంస్థకు చెందిన రూ.10.5 కోట్లు, ఎమ్మెల్యే వినోద్‌కు సంబంధించిన విశాఖ ఇండస్ట్రీస్ సంస్థకు చెందిన రూ.50.45 లక్షల నగదును స్వాధీనపరుచుకున్నాం. కామారెడ్డి ఉపఎన్నిక కోసం ప్రత్యేక బృందాన్ని నియమించుకున్నాం. రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డితో పాటు భాజపా నేత వెంకటరమణారెడ్డిపై నిఘా పెట్టాం. మొత్తం 300 మంది సెల్‌ఫోన్‌లను ట్యాప్ చేశాం. తద్వారా సేకరించిన సమాచారాన్ని ఉన్నతాధికారులకు అందించాం. కొల్లూరులో రేవంత్‌రెడ్డి మిత్రుడు గాలి అనిల్‌కుమార్ నుంచి రూ.90 లక్షలు, కె.వినయ్‌రెడ్డి దగ్గర రూ.1.99 కోట్లు, రాజగోపాల్‌రెడ్డి అనుచరుల నుంచి రూ.3.50 కోట్లు, ఉత్తమ్ సహచరుడు గిరిధర్ నుంచి రూ.35 లక్షలు, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అత్త ఝాన్సీరెడ్డి నుంచి రూ. 90 లక్షలు స్వాధీనం చేసుకున్నాం'' అని తిరుపతన్న తన వాంగ్మూలంలో వెల్లడించినట్టు తెలుస్తోంది.

# ఎవరెస్టు పర్వతారోహణలో పోతున్న ప్రాణాలు

## ఇప్పటివరకు ఎనిమిది మంది మృతి

ముందడుగు జాతీయం:

ఎవరెస్టు శిఖరానని అధిరోహించేందుకు ఔత్సాహిక పర్యాటకులు రోజురోజుకు క్యూ కడుతున్నారు. ఈ సాహసయాత్ర చేసే క్రమంలో అక్కడి ప్రతికూల పరిస్థితులు, అనారోగ్యం కారణంగా కొందరు ప్రాణాలు కోల్పోతుండటం కలవరపెడుతోంది. పర్వతారోహణ క్రమంలో తీవ్ర అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న ఓ భారతీయుడు ప్రాణాలు కోల్పోయాడు. ఇలా ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఎనిమిది మంది మృతి చెందినట్లు నేపాల్ అధికారులు వెల్లడించారు.

బాన్షీలాల్ (46) అనే భారతీయ పర్వతారోహకుడు గతవారం ఎవరెస్టు మార్గంలో చిక్కుకుపోయాడు. అతన్ని రక్షించిన రెస్క్యూ సిబ్బంది.. కాఠ్‌మాండూలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొం




దుతున్న ఆయన మరణించినట్లు నేపాల్ పర్యటక శాఖ పేర్కొంది. ఇలా ఇప్పటివరకు మొత్తం ఎనిమిది మంది చనిపోయారని తెలిపింది. బ్రిటన్‌కు చెందిన ఓ వ్యక్తితో పాటు ఇద్దరు నేపాలీ షెర్పాల(గైడ్లు) ఆచూకీ లభించకపోవడంతో వారూ మరణించినట్లుగానే భావిస్తున్నారు. అయితే, మునుపటితో పోలిస్తే ఈసారి ఎవరెస్టులో మరణాల సంఖ్య తక్కువగానే ఉందని అధికారులు చెబుతున్నారు. గతేడాది మృతుల సంఖ్య 18గా నమోదైంది.

# దెబ్బతిన్న కిడ్నీకి బదులు మంచి కిడ్నీ తొలగించారు

## శస్త్ర చికిత్స సమయంలో వైద్యుల నిర్లక్ష్యం

ముందడుగు రాజస్థాన్:

శస్త్రచికిత్స సమయంలో దెబ్బతిన్న కిడ్నీకి బదులు.. బాగున్న కిడ్నీని తొలగించారు. దీంతో ఆ పేషంట్ పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. వైద్యుల నిర్లక్ష్యం ఓ మహిళ ప్రాణాల మీదకు తెచ్చింది. రాజస్థాన్‌లో చోటుచేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్న మహిళకు జైపుర్‌లోని ఝుంఝును జిల్లాలో ఓ ప్రైవేటు ఆస్పత్రి బృందం ఇటీవల శస్త్రచికిత్స నిర్వహించింది. అయితే.. సర్జరీ సమయంలో వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దెబ్బతిన్న కిడ్నీకి బదులు బాగున్న కిడ్నీని తొలగించి సర్జరీ పూర్తి చేశారు. కొన్ని రోజులు గడిచినా మహిళకు ఆరోగ్యం కుదుటపడకపోవడంతో మరో ఆస్పత్రికి వెళ్లారు. ఆమెకు పరీక్షలు నిర్వహించగా ఈ దారుణం వెలుగులోకి వచ్చింది.



వైద్యుల నిర్లక్యం వల్ల ఆమె ప్రాణాలకే ముప్పు వాటిల్లింది. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ వ్యవహారం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి చేరడంతో ఆస్పత్రి యాజమాన్యంపై చర్యలు చేపట్టింది. క్లినికల్ లైసెన్స్‌ను రద్దు చేసింది.

ముందడుగు
బుధవారం,
29-5-2024,
హైదరాబాద్

# ఇష్టంగా తిన్న బిర్యానీ మహిళ ప్రాణం తీసింది

## ఫుడ్ పాయిజనింగ్ ప్రధాన కారణమని వెల్లడి

**ముందడుగు కేరళ:**



ఇష్టంగా తిన్న బిర్యానీ ఓ మహిళ ప్రాణాలు తీసింది. కేరళ త్రిసూర్ జిల్లాలోని పెరింజనం పట్టణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానిక రెస్టారెంట్‌లో బిర్యానీ తిన్న సుమారు 178 మందికి ఫుడ్ పాయిజనింగ్ అయ్యింది. వారిలో ఒక మహిళ ప్రాణాలు కోల్పోయింది. కుటిలక్కడవ్‌కి చెందిన నుసైబా (56) బిర్యానీ తిన్న తర్వాత తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆమెను స్థానికంగా ఉన్న ఆరోగ్య కేంద్రానికి, అక్కడి నుంచి ఇరింజలకుడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

ఆ తర్వాత మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ నుసైబా మంగళవారం మరణించారు. ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. మరణానికి కారణాలపై శాస్త్రీయ పరిశోధన జరగనుంది. ఫుడ్ పాయిజన్ అయిందన్న అనుమానంతో పోలీసులు, ఆరోగ్య శాఖ అధికారులు, ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ ప్రతినిధులు, పంచాయతీ అధికారులు, పోలీసులతో కలిసి రెస్టారెంట్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ ఘటనపై స్థానిక అధికారులు స్పందించి రెస్టారెంట్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

అపరిశుభ్రతతో హోటల్ నిర్వహిస్తున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గుర్తించారు. ఈ విషయంపై కయపమంగళం పోలీస్‌స్టేషన్, పెరింజనం పట్టణ పంచాయతీలో ఫిర్యాదు చేశారు. ఫుడ్ పాయిజనింగ్ కారణంగా ఆస్పత్రిలో చేరిన వారిని కలుసుకుని సమాచారాన్ని సేకరించారు. రెస్టారెంట్‌లోని మయోనీస్, కేరళలో ప్రసిద్ధి చెందిన బిర్యానీ లాంటి యెమెన్ వంటకం 'కుజి మండి' తినడంవల్లే మహిళ మరణించినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.

# 18 రోజుల్లో 5 లక్షల మందికిపైగా దర్శనం

## కేదార్‌నాథ్ ఆలయానికి భక్తులు పోటెత్తుతున్నారు

**ముందడుగు ఉత్తరాఖండ్:**



చార్‌ధామ్ యాత్రలో భాగంగా కేదార్‌నాథ్ ఆలయానికి భక్తులు పోటెత్తుతున్నారు. ఆలయ ద్వారాలు తెరిచిన నాటి నుంచి ఇప్పటి వరకు 5 లక్షల మందికిపైగా భక్తులు బాబా కేదార్‌ను దర్శించుకున్నారు. చార్‌ధామ్ యాత్రలో భాగంగా ఈనెల 10న కేదార్‌నాథ్ ఆలయ తలుపులు తెరిచిన విషయం తెలిసిందే. ఆలయం తెరిచిన 18 రోజుల వ్యవధిలో 5,09,688 మంది భక్తులు బాబా కేదార్‌ను దర్శించుకున్నారు.

మరోవైపు భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. యాత్ర ఏర్పాట్లను రుద్రప్రయాగ్ జిల్లా మేజిస్ట్రేట్ సౌరభ్ గహర్వార్ నిరంతరం సమీక్షిస్తున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను మరింత పటిష్ఠం చేయాలని సంబంధిత అధికారులందరినీ ఆదేశించారు. చార్‌ధామ్ యాత్రకు వెళ్లాలనుకునే భక్తులు తప్పనిసరిగా ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఉత్తరాఖండ్ ప్రభుత్వం స్పష్టంచేసింది. రిజిస్ట్రేషన్ తేదీ కన్నా ముందుగా ప్రయాణం పెట్టుకోవద్దని కోరింది. రిజిస్ట్రేషన్ లేని భక్తులకు యాత్రకు అనుమతించబోమని స్పష్టం చేసింది.

# హేమను అరెస్ట్ చేయడానికి వీల్లేదు..?

## కేవలం విచారించి వదిలేయండి ■ బడా రాజకీయ నేత ప్రయత్నిస్తున్నట్లు సమాచారం

**ముందడుగు క్రైం:**



బెంగళూరు రేవ్ పార్టీ కేసు సంచలనంగా మారింది. స్టార్ సెలబ్రిటీలందరికీ బెంగళూరు క్రైం పోలీసులు నోటీసులు పంపించారు. నోటీసులందుకున్నవారిలో తెలుగు నుంచి హేమ కూడా ఉన్న విషయం తెలిసిందే.

పోలీసుల విచారణకు మాత్రం హేమ హాజరవలేదు. వైరల్ ఫీవర్ తో బాధపడుతున్నానంటూ లేఖ రాసింది. పోలీసులు మాత్రం ఆ లేఖను పరిగణనలోకి తీసుకోలేదు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఒక వార్త వైరల అవుతోంది. బెంగళూరు సీసీబీ పోలీసుల నుంచి హేమను ఈ కేసు నుంచి తప్పించేందుకు ఓ బడా రాజకీయ నేత ప్రయత్నిస్తున్న సినీ పరిశ్రమలో వార్త వైరల్ గా మారింది. హేమను అరెస్ట్ చేయడానికి వీల్లేదని, కేవలం విచారించి వదిలేయాలంటూ ఆయన పోలీసులకు సూచించినట్లు తెలుస్తోంది. ఆమె పేరు బయటకు రాకుండా చూడాలంటూ పోలీసులపై ఒత్తిడి తెస్తున్నట్లు కన్నడ మీడియాలో వార్తలు వస్తున్నాయి.

పొలిటికల్ బ్యాగ్రౌండ్ ఉండటంతోనే హేమ పోలీసుల విచారణకు హాజరుకాలేదనే ప్రచారం నడుస్తోంది. ఇప్పుడు హేమను వదిలేయాలంటూ సీసీబీ అధికారులకు పదే పదే ఫోన్ చేస్తున్న రాజకీయ నాయకుడు కూడా పెద్ద రాజకీయవేత్త అని, తెరవెనక అతనికి బ్యాగ్రౌండ్ ఉందనే ప్రచారం నడుస్తోంది. దీనివల్లే పోలీసులు చూసీ చూడనట్లుగా హేమపట్ల వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది.

# వెయ్యి రూపాయల బిర్యానికి ఆసుపత్రిలో లక్ష కట్టారు

- ■ పెళ్లిరోజు అని మండి బిర్యాని తిన్నారు..
- ■ హోటల్‌లో తిన్నాక ఫుడ్ పాయిజనింగ్ అయింది

**ముందడుగు రంగారెడ్డి:**




పెళ్లి రోజు కదా అని కుటుంబ సభ్యులు సరదాగా వెళ్లి మండి బిర్యాని తిన్నారు. హోటల్‌లో సరైన నాణ్యత ప్రమాణాలు వాడకపోవడం వల్ల కాస్త ఫుడ్ పాయిజనింగ్‌కు దారి తీసింది. ఒకరి తర్వాత ఒకరు వాంతులు, విరోచనాలు చేసుకుని ఆస్పత్రిలో చేరారు. వాళ్లు తిన్న వెయ్యి రూపాయల బిర్యానీకి ఆస్పత్రిలో లక్ష రూపాయలు కట్టే పరిస్థితి తీసుకొచ్చింది. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది.

షాద్‌నగర్ మండలం అప్పరెడ్డిగూడ గ్రామంలో కావలి నరేందర్ నివసిస్తున్నాడు. ఈ నెల 22న తన పెళ్లి రోజు కావడంతో కుటుంబసభ్యులతో కలిసి షాద్‌నగర్‌లోని సాయిబాబా ఫ్యామిలీ రెస్టారెంట్‌కు వెళ్లాడు. అక్కడ అందరూ కలిసి మండి బిర్యాని తిన్నారు. కాసేపు అక్కడే సరదాగా గడిపి రాత్రికి ఇంటికి చేరుకున్నారు. అయితే ఇంటికి వెళ్లాక ఒకరి తర్వాత అస్వస్థతకు గురయ్యారు. అందరికీ వాంతులు, విరేచనాలు అయ్యాయి. దీంతో నరేందర్‌తో పాటు అతని భార్య మంగమ్మ, కుటుంబసభ్యులు దీక్షిత, తన్విక, అనిరుధ్, అభిలాష్, జ్యోత్స్న, సాయి శ్రీకర్ సహా మొత్తం ఎనిమిది మందిని శంషాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారందరూ అక్కడే చికిత్స పొందుతున్నారు. వీరిలో రేందర్‌కు రక్తపు వాంతులు, విరేచనాలు కావడంతో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. కాగా, వారికి పరీక్షలు నిర్వహించిన వైద్యులు కలుషిత ఆహారం తినడం వల్లే అనారోగ్యం పాలయ్యారని తెలిపారు. దీనిపై కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారు. వెయ్యి రూపాయలు ఖర్చు చేసి బిర్యాని తింటే.. ఆస్పత్రిలో లక్ష రూపాయల బిల్లు అయ్యిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ముందడుగు
బుధవారం,
29-5-2024,
హైదరాబాద్

# మహారాష్ట్ర కారు ప్రమాదం కేసులో కీలక పరిణామం

## మైనర్ బాలుడి తండ్రి, తాత రిమాండ్



**ముందడుగు మహారాష్ట్ర:**


మద్యం మత్తులో నిర్లక్ష్యంగా కారు నడిపి ఇద్దరి మరణానికి కారణమైన మహారాష్ట్రలోని పుణె సిటీలో జరిగిన పోర్షే కారు ప్రమాదం కేసులో మంగళవారం మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. మైనర్ బాలుడి తండ్రి విశాల్ అగర్వాల్, తాత సురేంద్ర అగర్వాల్‌కు పుణె జిల్లా కోర్టు రిమాండ్ విధించింది. మే 31 వరకు ఆ ఇద్దరినీ పోలీస్ కస్టడీకి అప్పగించింది. ఈ నెల 19న 17 ఏళ్ల మైనర్ పూటుగా మద్యం సేవించి నిర్లక్ష్యంగా కారు నడిపాడు. దాంతో కారు ఢీకొని ఇద్దరు టెకీలు దుర్మరణం పాలయ్యారు. అయితే రియల్టర్ అయిన మైనర్ తండ్రికి పలుకుబడి ఉండటంతో తన కొడుకును కేసు నుంచి తప్పించేందుకు ప్రయత్నించాడు. అందుకోసం ప్రమాదం జరిగిన సమయంలో కారు నడిపింది తన కుమారుడు కాదని, డ్రైవర్ అని చెప్పాడు. ఈ మేరకు ససూన్ ఆస్పత్రిలో తన కుమారుడి రక్త నమూనాలను కూడా మార్పించాడు. దాంతో ప్రమాదం జరిగినప్పుడు నిందితుడు మద్యం మత్తులో ఉన్నట్లు సీసీ కెమెరాల్లో కనిపించినా.. బ్లడ్ రిపోర్టుల్లో మాత్రం అతను మద్యం ముట్టనట్లుగా వచ్చింది. ఈ విషయం బయటికి రావడంతో బ్లడ్ శాంపిల్స్ మార్చిన ఇద్దరు డాక్టర్లపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే తన మనుమడిని కేసు నుంచి తప్పించడం కోసం అతని తాత సురేంద్ర అగర్వాలే డ్రైవర్‌ను కేసులో ఇరికించేందుకు ప్లాన్ చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. దాంతో గత శనివారం అతనిపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. బ్లడ్ శాంపిల్స్ మార్పిండంతో మైనర్ తండ్రి విశాల్ అగర్వాల్‌ను అంతకుముందే అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు ఇద్దరిని పుణె జిల్లా కోర్టులో హాజరు పర్చగా, కోర్టు ఇద్దరికీ ఈ నెల 31 వరకు పోలీస్ కస్టడీ విధించింది.

# టాటూలతో క్యాన్సర్ ప్రమాదం..?

## లింఫోమా అనే బ్లడ్ క్యాన్సర్ వచ్చే ముప్పు ▪ స్వీడన్ శాస్త్రవేత్తల అధ్యయనంలో వెల్లడి

**ముందడుగు జాతీయం:**

పచ్చబొట్టు వేయించుకొవడం అనేది ట్రెండ్ అయిపోయింది. ఇష్టమైన సింబల్స్, ఇష్టమైన వారి ఫోటో, సెలబ్రిటీల పేర్లు, ఫోటోలు ఇలా రకరకాల గుర్తులను శరీరంపై వేయించుకుంటూ ఉంటారు. అయితే పచ్చబొట్టు లేదా టాటూ వేయించుకోవడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం అధికంగా ఉంటుందని తాజాగా ఓ అధ్యయనంలో వెల్లడైంది. పచ్చబొట్టు వేయించుకోని వారితో పోలిస్తే.. టాటూలు వేయించుకున్నవారిలో క్యాన్సర్ కణాల వృద్ధి ఎక్కువగా ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు.



### క్యాన్సర్ వచ్చే ముప్పు 21 శాతం

శరీరంపై వేసుకునే టాటూల కారణంగా లింఫోమా అనే బ్లడ్ క్యాన్సర్ వచ్చే ముప్పు 21 శాతం వరకు అధికంగా ఉంటుందని స్వీడన్ పరిశోధకులు గుర్తించారు. లింఫోమా బ్లడ్ క్యాన్సర్ సోకిన 2938 మందితో సహా దాదాపు 12 వేల మందిపై ఈ అధ్యయనాన్ని స్వీడన్ శాస్త్రవేత్తలు నిర్వహించారు. ఈ 2938 మంది క్యాన్సర్ బాధితుల వయసు.. 20 నుంచి 60 ఏళ్ల మధ్య ఉందని తెలిపారు. ఇందులో టాటూలు వేసుకోని వారితో పోలిస్తే, వేసుకొన్న వారిలో క్యాన్సర్ కణాలు వేగంగా అభివృద్ధి చెందినట్లు శాస్త్రవేత్తలు తేల్చారు.

### పలు విషయాలు వెల్లడి

ఇప్పటివరకు జరిపిన పరిశోధనల్లో ఈ విషయాలు వెల్లడయ్యాయని.. అయితే దీనిపై మరిన్ని పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు. ఇవన్నీ ఇప్పటి వరకు ఊహాగానాలు మాత్రమేనని చెప్పారు. 4193 మంది వ్యక్తుల్లో 21 శాతం మంది అంటే 289 మంది వ్యక్తులు టాటూలు వేయించుకున్నారని.. 18 శాతం మంది అంటే 735 మంది వ్యక్తులు లింఫోమా బ్లడ్ క్యాన్సర్ లేని వారు టాటూలు వేయించుకున్నారని పరిశోధకులు వెల్లడించారు.

**క్యాన్సర్ ప్రమాదం ఎక్కువ**

పచ్చబొట్టు ఇంక్‌ను చర్మంలోకి పంపించినపుడు.. ఆ చర్మం ఆ ఇంక్‌ను అక్కడ ఉండకుండా మిగిలిన ప్రాంతాలకు పంపిస్తుందని.. ఈ అధ్యయనానికి హెడ్‌గా ఉన్న లండ్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త క్రిస్టల్ నీల్సన్ తెలిపారు. ఆ సమయంలోనే రోగనిరోధక వ్యవస్థ యాక్టివేట్ అవుతుందని చెప్పారు. ఆ టాటూ ఇంక్‌లో ఎక్కువ భాగం చర్మం నుంచి దూరంగా రవాణా అవుతుందని పేర్కొన్నారు. ఈ టాటూల కారణంగా డిఫ్యూజ్ లార్జ్ బి-సెల్ లింఫోమా, ఫోలిక్యులర్ లింఫోమా అనే క్యాన్సర్ ప్రమాదం ఎక్కువగా ఉందని పరిశోధనా బృందం కనుగొంది.

# వాట్సాప్ నంబర్ కు వచ్చిన లింక్

## ఓపెన్ చేయగానే 10 లక్షలు మాయం

**ముందడుగు క్రైం:**

ప్రస్తుత సమాజంలో సైబర్ మోసాలు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయి. పోలీసులు ఎంత అవగాహన కలిపించినప్పటికీ ఎక్కడో చోట ప్రజలు సైబర్ క్రైమ్ బారిన పడుతూనే ఉన్నారు. తాజాగా పెద్దపల్లి జిల్లాలో ఓ చికెన్ వ్యాపారి దాదాపుగా 10 లక్షలు పోగొట్టుకున్నాడు.

ఈ ఘటన గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హోల్ సేల్ చికెన్ వ్యాపారి చేసే దేవేందర్ కు వాట్సాప్ నెంబర్ కు యూనియన్ బ్యాంక్ ఏపీకె లింక్ పంపారు సైబర్ నెరగాళ్లు. వెంటనే దేవేందర్ దానిని ఓపెన్ చేశాడు. దీంతో అతని బ్యాంకు




ఖాతా నుండి రూ. 9.60 లక్షలు మాయమయ్యాయి. అనంతరం పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# చట్టానికి విరుద్ధంగా ఆర్టీఐ దరఖాస్తు తిరస్కరణ

- పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని వెల్లడి
- ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ సాయికుమార్

**ముందడుగు హైదరాబాద్:**

ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ హైద్రాబాద్ కు సంబంధించిన సమాచారం కోసం సమాచార హక్కు చట్టం క్రింద హైద్రాబాద్ జిల్లా కొఆపరేటివ్ అధికారి ఆఫీసు పౌర సమాచార అధికారికి ఆర్టీఐ దరఖాస్తు చేసినట్లు ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ సాయికుమార్ తెలిపారు. అట్టి దరఖాస్తును ఆ కార్యాలయ పిఐఓ తిరస్కరించారని దానిపై ఫిర్యాదు చేస్తామని, లీగల్ గా ప్రొసీడ్ అవుతామని తెలిపారు. దరఖాస్తులో 5 అంశములకు సమాచారం కోరామని, ముఖ్యంగా సొసైటీ నిధుల నుండి 2 కోట్లతో ప్రస్తుత మరియు పాత డైరెక్టర్లు కు సూట్ లు మరియు గోల్డ్ కాయిన్స్ ఇస్తున్నారని, ఇది సొసైటీ ఫండ్స్ ను దుర్వినియోగ




పర్చినట్లు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమం విరమించుకోవాలని కోరుతూ దాదాపు 40 మంది సభ్యుల సంతకాలతో సొసైటీ సెక్రటరికి లేఖ ఇచ్చామని ఆ లేఖపై ఎలాంటి చర్యలు తీసుకున్నరో సమాచారం ఇప్పించవలసిందిగా పిఐఓను కోరారు. దానికి ఆ కార్యాలయ పిఐఓ దరఖాస్తు ను సెక్షన్ 8(1) (జె) క్రింద తిరస్కరించారని ఇది ఆర్టీఐ చట్టానికి వ్యతిరేకంగా అని, దీనిపై సెక్షన్ 18(1) క్రింద ఫిర్యాదు చేస్తామని, ఇంకా చట్టపరంగా చర్యలకు ప్రొసీడ్ అవుతామని తెలిపారు.

# భారత్‌లో డార్క్ ఎడిషన్‌ను కలిగి ఉన్న టాప్ ఎస్‌యూవీలు

**ముందడుగు హైదరాబాద్:**

డార్క్ ఎడిషన్ ఎస్‌యూవీలు చక్కని రూపం, ఆకర్షణీయమైన సౌందర్యం, అసమానమైన పనితీరును శక్తిని ప్రతిధ్వనిస్తాయి. అవి మీ నగరంలోని సందడిగా ఉన్న వీధుల నుంచి, హిమాలయాల వంటి ఎత్తైన ప్రాంతాల వరకు మీ ప్రయాణాన్ని పూర్తి చేసేందుకు అవకాశాన్ని కల్పిస్తాయి. నలుపు వర్ణంలోని సౌందర్యంతో కూడిన ప్రేమ శాశ్వతం. బ్లాక్‌థీమ్ ఎస్‌యూవీలు వాటి సంపన్నమైన డిజైన్‌లు, ఫీచర్లు, కమాండింగ్ ఉనికితో మీ కళ్లు మెరిసిపోయేలా చేస్తాయి. మేము స్టార్రీ డార్క్ ఎడిషన్ ఎస్‌యూవీల జాబితాను ప్రదర్శిస్తుండగా, ఇక్కడ శైలికి అనుగుణమైన స్థిరత్వాన్ని ప్రదర్శిస్తాయి.

భారతదేశపు మొట్టమొదటి ఇంటర్నెట్ ఎస్‌యూవీ. స్టార్రీబ్లాక్‌థీమ్ ఎక్స్‌టీరియర్, విలాసవంతమైన ఇంటీరియర్‌లను గన్ మెటల్



యాక్సెంట్‌లతో విలాసవంతమైన బ్లాక్ థీమ్‌లో ఖచ్చితత్వంతో రూపొందించారు. ఎస్‌యూవీ భారతదేశంలో అతిపెద్ద 35.56 సెం.మీ, (14అంగుళాల) హెచ్‌డీ పోర్ట్రెయిట్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్‌తో పాటు డ్యూయల్ పేన్ పనోరమిక్ సన్‌రూఫ్‌ను కలిగి ఉంది. ఇది ఎస్‌యూవీ కొనుగోలుదారులకు కొనుగోలుదారులకు పవర్, లగ్జరీల అసాధారణమైన ప్యాకేజీని అందిస్తుంది. ఫ్రంట్ హెడ్‌రెస్ట్‌లో బ్లాక్ స్టార్మ్ డీబోసింగ్‌తో కూడిన ఆల్‌బ్లాక్ లెదర్* అప్‌హోల్‌స్ట్రీ, గన్ మెటల్ ఫినిషింగ్ కలిగిన లెదర్‌తో చుట్టబడిన స్టీరింగ్ వీల్ దాని ప్రీమియం ఆకర్షణను మరింత మెరుగుపరుస్తుంది.